# పరిస్థితుల బానిస

అది శ్రావణమాసం కొత్తగాపెళ్లైన అమ్మాయిలూ, గృహిణీత్వానికి పాత కాపులైన స్త్రీలూ, నోములూ వ్రతాలూ చేస్తూ వూరంతా సందడి చేస్తున్నారు. వర్షాలక్ష్మి తానూ పంటలతో కూరపాదులతో కలకలలాడుతూ వారితో సరసమాడుతున్నది కూరపాదులూ, పూలతీగలూ కాయులతో, పూలతో గర్వంగా తలలూపుతూ నవ్వుతున్నాయి, నల్లని మేఘాలు, పేరంటానికి నడిచివెళ్లే వారిని భయపెట్టటానికి గర్జిస్తూ ఆడపాదడపా నీటిజల్లులు కురిపిస్తూ తడుపుతున్నాయి, ఉరుములకి బెదిరి నవ్వుతూ, జల్లుపడగానే చూర్లకిందా, చెట్లకిందా, యిళ్ల అరుగుల మీదా చేరుతూ నవ్వుతున్నారు ఆడపిల్లలు. మెరిసే పట్టుచీర బిగుతు రవికలూ, తలలో చామంతి దండలూ, చేతుల్లో రుమాలాముడి వేసిన వాయినాలూ, కాలివేళ్లకి మట్టెలూ' పాదాలకి ఆకు చెప్పులూ, కులుకుతూ నడుస్తూ చీరకుచ్చిలు యెడమచేత్తో పట్టుకుని గబగబ అడుగులువేస్తూ వెళ్లారు. ఆ వెళ్లే లావణ్యవతులను, సాయంకాలం నీరెండలో అరుగు మీద కూచుని, సిగరెట్టు తగలేస్తు చూస్తున్నాడు శంకరం. అతని పక్కనే అతని మేనబావవున్నాడు. పొడుంపట్టు పడుతున్నాడు. మంచి బట్టలున్నాయి వంటిమీద.

"ఈ అమ్మాయిల మొగుళ్ల ప్రత్యేకతయేమిటో! నాలో లోపం యేమిటో! నాలోలేనిదీ, వారి భర్తలలోవున్నదీ యేమిటో యీ స్త్రీలంతా మొగుళ్లతో యెలావుంటున్నారో!" స్వగతం బైటికే మెల్లిగా అన్నాడు శంకరం, అలా అనటం హాస్యమాడుతున్నట్లే వినిపించినా, అగొంతులో దిగులూ విచారమూ

వెల్లడౌతూనే వున్నాయి. శంకరం నవ్వుతూనేవున్నా మొహాన బాధా కనబడుతున్నది.

మేనబావ పేరు శేఖరం శంకరం గుండెల్లో గూడు కట్టు కున్న బాధ శేఖరానికి తెలుసు ముక్కూ, మొహం తువ్వాలుతో అద్దుకున్నాడు. యెగబీల్చి, దగ్గి అన్నాడు.

'ఆస్త్రీల భర్తలకి సరిపెట్టుకుపోయే గుణమున్నది. భార్య లోని లోపాలూ, దాని లేమీ, దాని అనాగరికతా వారిని బాధిం చదు. మాటివాటికి యెత్తిచూపరు అందువల్ల ఆ అమ్మాయిలు తమ భర్తలను అంటిపెట్టుకుని ఉన్నారు నీ స్వభావమందుకు విరుద్ధం నీకు నీ భార్యలోని లోపాలను, లేనివాటిని గూడానూ, కెలకటం యిష్టం అది భరించలేక నీ భార్య రత్నం వెళ్లి పోయింది" అంటించినట్టున్నాయి ఆమాటలు.

శంకరం చిటికవేసి సిగరెట్ పొడి రాలుస్తూ పక్క చూపు చూశాడు.

'మాగొప్ప మానసికవేత్త సమర్థించాడు. భార్య మటుకు భర్తలోని లోపాలను భరించద్దూ?'

శేఖరం అభినయం పట్టాడు. "అతి సర్వత్ర వర్జయేత్ అన్నారురా బావా? అతి రూపేణావై సీతా, అతి గర్వేణ రావణః అతిదానే బలిర్నష్టః' భరించ గలిగినంతవరకూ భరిస్తుంది. శక్తికి మించి యెవరూ యేమీ చేయలేరు. అందునా యీకాలం లోనా? నీలో యిదొక లోపంరా బావా! కాలం మారింది. అర్థ శతాబ్దం కిందట ఆచారాలు యిప్పుడెవరు పాటిస్తున్నారు. పోని

నువ్వు తక్కువ తిన్నావా? అంటే అదీలేదు. అస్తమానం ఏదో మిషపెట్టి యేదో సిటీకి ఉడాయిస్తావైపోయె. కూడా అర్ధాంగి ఉండాలనే ద్యాసే రాదు నీకు? మెడ్రాసు పోవాలి, బొంబే పోవాలి అని పెరుగెత్తుతావు. దానమ్మ పిగ తరగా అదేం బిజినెస్సో! ఒక వారం కదలకుండా ఇంటిపట్టున ఉండనీదైపాయె. 'తరచూ నన్ను ఒంటరిగా వదలి యిటూ అటూ పోవద్దు' అని అహల్య గౌతముడితో అనేదట.

శంకరం తెక్కచేయనట్టు నవ్వాడు. పోగ పీల్చివదిలాడు 'అహల్య సంగతి నాకు తెలియదు గానీ, యీ భార్యామణి మాత్రం యింటి కొచ్చిన ప్రతి వాడితో పోయేది. నేనొక్క సారీ ఒక్క యిందు్రిడినైనా పట్టలేక పోయినాము"

అంత బ్లంట్‌గా శంకరమంటే, శేఖరం గారపళ్ళన్నీ కన బడేట్టు 'యిహీహి యని గుజ్జంలాగా సకిలించాడు.

చెప్పేడు మాటలు వినేవాడి చెవుఃు తెగ్గోయ మన్నారుట నీఅప్పచెల్లెల్లు సత్యవాక్పాలనచేస్తున్నారా? అనసూయా అరుంధతీ సమానులా? డబ్బును తిరస్కరిస్తారా? వాళ్ళ మాటలు నమ్మేవాడివి.

'వాళ్ళసంగతెందుకులేరా బావా! నా అహల్య సంగతివిను ఊరునించీ వచ్చేప్పటికి యింటిలో కొత్తమొహం యెదురౌతుంది పీడెతడే అంటే, ఫస్ట్ కజిన్ అంటుంది. వాడు జిడ్డులాగా నన్ను పట్టుకుని వదిలేవాడుగాద. నాకున్న పరపతి వాడుకుంటాడు. రాజభోగం కావాలి. హోమ్ కంఫర్ట్ కావాలి. వాడిని పంపివేసే మార్గాలన్నీ వెతికేప్పటికి దుంప తెగేది వాడి బుర్రి పెంకు,

వాడి తొక్క మందం. గుండుసూది దిగబడదు. నీటి గుజ్జం. మరో సిగిరెట్ తీశాడు.

వాడు జిడ్డుకాదు. లేమి అలా చేయిస్తుంది ఆకలిలొంగ దీస్తుంది. నువ్వనేది అర్థంగా నట్టుండిపోతాడు. పనినెరవేరు స్తావేమోనని పడిపూరుకుంటాడు. యీమాత్రం తెలియదా జీని యస్సూ, అన్నట్టు నవ్వుతూ చూశాడు.

వట్టి ఆకలేనా? తిండితో అతిండిపోతుతృప్తి పడేవాడా. అంటః నాతువాళ్లు, సబ్బూషాంపూ, దువ్వెనా, పేస్టూషేవింగ్ సెట్టూ, నాబెడ్, దుప్పటి, ఒకటేమిటిః నేవాడుకునే తలనూనే రాచుకుంటాడు. ఇంట్లో అడిగితే కొబ్బరినూనె యిస్తారుగా. హైతుకి బెంకాయ నూనె పనికిరాదుట, బ్రిల్క్రీకు రాయాలిట గుండుకి, పోనీలే అన్నీ అయిపోవచ్చినవేగదా అని సరిపెట్టు కుని, కొత్తవి కొనుక్కురాగానే, పాతవినిండు కున్నాయనీ, కొత్తవి ఓపెన్‌చేసి వాడకం సాగిస్తాడా మడ్డిమృగం. నాగరి కతకి స్వస్తిచెప్పి యింటినుంచి వాడిని గుంటేయక తప్పదు. సభ్యతను వొదులు కోటం యెంతయాతనో నీకు తెలియదు. తెలిస్తే హైతుతరఫున వకాలత్. పుచ్చుకోవు.

శంకరం ధోరణి నచ్చనట్టు నల్లనిదట్టమైన మేఘమొకటి ఫెళఫెళమని ఆర్భాడంచేస్తు వచ్చింది. పెద్ద వర్షం పడింది. వారిద్దరూ తడిశారు. వాన వెలిసింది. తటిల్లత వకటి ఆకాశంలో నీలిమబ్బుల మధ్య నాట్యమాడి, చిటికెలో వినీలాకాశంలోకి, కన్నెపిల్లలాగా పరుగెత్తి పోయింది.

నలుగురు సొగసుకత్తెలు తడిసిముద్దై, తడికొంగులను పిండుకుంటూ, అరుగువేపు వచ్చారు. వారికి అరుగు వదిలేసి, శంకరం శేఖరం లేచియింట్లోకి వెళ్లిపోయారు.

ఇంట్లోవున్న శాంతమ్మ వాళ్లను చూసి నవ్వింది. పొడి బట్టలు తెచ్చి యెదురుగా బల్లమీదపడేసింది.

బట్టలు మార్చుకోండి తడిసేదాకా యెందుకున్నారూ? తుంపరబడగానే లేచిరాక పోయూరా?

వేడి కాఫీ కప్పులూ, సాసర్లూ, పకోడీలప్లేట్లూ తెచ్చి యెదురుగా వుంచి వెళ్లింది.

శాంతమ్మ విధవరాలు. భర్త టైఫాయిడ్ వచ్చి పోయాడు పెద్ద ఆస్తికి, ఆమే ఆమె కొడుకూ వారసులైనారు గానీ! స్థిరాస్తి చరాస్తి అన్నీతగాదాల్లో వున్నాయి. సొమ్ములుగూడా తల్లి పద్దే వుండిపోయాయి. సవతి అన్నలు యివ్వలేదు. రొఖ్ఖం అప్పుల కింద ఆప్పుల దగ్గరుండిపోయింది. భర్త శేషావతారం చిన్నమేడ కొన్నాడు. అది అదివరకే అమ్మబడింది. మోసం చేసి రెండసారి అమ్మినమేడ అని కేసులో వున్నది కారు చూపించి అప్పుతెచ్చాడని దాన్ని పట్టుకుపోయారు. శేషావతారం, తనవంతు భాగాలకింద రొఖ్ఖం చేసుకున్నాడని అత్త వారు కాగితాలుచూపారు,

'నీకు రావాల్సిందేమీలేదు." అన్నారు

క్లిష్ట సమస్య వచ్చిందే అనుకుని బాంకులో డబ్బు తెచ్చుకుని కాలం నెట్టుతుండగా తల్లివచ్చింది సాయంలేక

పోగా పక్షవాతం వచ్చి నోరూ, కాలూ, చెయ్యీ పడిపోయినై బాంకు దివాలా తీసిందని తెలిసింది పూరివాళ్లు చెప్పారు వారి డబ్బూ పోయిందిట మోసంచేసి, డబ్బు అప్పులిచ్చి వసూలు కాలేదనిపట్టి ఖజానా చూపాయిట యేదైనా వస్తువు దగ్గరుంచు కుని అప్పులీయలేదా? అనడిగితే, అందరూ కలిసే చేశారీ మోసం అనితేలింది. యంక్వయరీ జరుగుతున్నది.

అదే బాంక్‌లో శంకరం డబ్బూ వుండేది. కోల్పోయినా కొంతయినా రాబడదామని, ప్రయత్నిస్తున్న సమయంలో శాంతమ్మతో పరిచయమైంది. నవ్వుతూ పలకరించాడు. ఆమె గోడు విన్నాడు.

'ఇవన్నీ చాలక, యింటాయన యిల్లు ఖాళీ చేయమని నోటీసిప్పించాడండీ లాయరుద్వారా. రిపేర్లు చేయించాలిట. తానే వుంటాడుట స్వంతయింటిలో. వంట మనిషిగా తప్పితే నేనెందుకూ పనికిరానేమో' అని కళ్లు తుడుచుకున్నది.

ఇల్లు ఖాళీచేసి మా యింటికిరండి. మీ సంగతి చేచూస్తా బాంక్ సామాను వేలం వేస్తున్నారు కోర్టువారు. కొంతయినా వస్తుందని క్షేమింకానలుగురం ప్రయత్నిస్తున్నాము అన్నాడు

శాంతమ్మా, తల్లి, కొడుకూ వచ్చేశారు. అణకువ గల స్త్రీ అందుబాటులో కొచ్చింది.

నాకు పోయేందుకేమున్నదీ? తల్లితండ్రులు చిన్నప్పుడే పోయారు. చదువు చెప్పించి, ముద్దు చేసిన అన్న, డిగ్రీ చేతికి ఇప్పించిన అన్న ప్రకాశరావు పోయాడు.' అని చింతించాడు.

అన్న ప్రకాశరావు అడ్వొకేటు. పొలిటీషియన్ ఆంధ్ర నుండి విడిబడాలని తెలంగాణా లేవదీసిన అల్లర్లలో గుండుతాకి పోయాడు. అందుకే వేచివున్నట్టు వదిన తనవంతు ఆస్తి పంచి యిప్పించుకుని కొడుకుతో పుట్టింటికెళ్ళి పోయింది. అప్పలందరికి పెళ్లిళ్లు అయినవి. యెన్నాళ్లు చూస్తారు? పెళ్ళి చేశారు గుట్టుబైట పడుతుందని, మరదలు రాగానే వెళ్ళిపోయారు.

మర్యాదస్తురాలు కాదు తమ్ముడూ? నోరూ పెద్దదే. చేతులు మహా ఝాడిస్తుంది అన్నది అప్ప.

శంకరం భార్యపేరు విశాలాక్షి. పెద్ద కళ్లు, వాటిని ఇటూ తిప్పి, యింటి పరిస్థితి అర్థం చేసుకున్నది, ఆల్చిప్పల్లాంటి రెప్పలల్లార్చి, యేమి చేయాలా? అని ఆలోచించింది, సింగిణి విల్లంటి కనుబొమ్మలు కదిలించీ, సంపంగి రెక్కవంటి ముక్కు నలుపుకున్నది. భర్తకు సరసం తెలియదని బాధపడింది. అందమైన మూతి అటూ, యిటూ తిప్పి, అంతా అప్పదే అధికారం అనీ లాభం లేదు అనీ అనుకున్నది.

చలాకీగా ఉండే విశాలాక్షి పూలచండ లాంటి చేతులాడించింది. గాజులు గలగలలాడినై. నడ్డిన చేయి పెట్టుకున్నది. రెండోచేయి శంకరం మొహం యెదుట ఆడిస్తూ అన్నది.

'పేరు మీది, ఊరు మీ అప్పది. పైకి వేరుగా వున్నట్టు కనిపిస్తున్నాంగానీ, ఆజమాయిషీ, మీమీద అధికారం వాళ్ళదే కటువైన సత్యం చెపుతూ నవ్వింది.

నిన్న మొన్నటివరకూ చదువులో మునిగి సైకాలజీ నేర్చిన శంకరానికి అడివిలాగా తోచింది యిల్లు. మృగాలనీ, జంతు

వులనూ, పక్షులనూ చూస్తున్నట్టు ఫీల్ అయ్యాడు. రక్తసంబం ధం గట్టిది. ప్రేమ పాశం బలంగా వున్నది. తనవారి తప్పులు వినలేక వేదన చెందాడు. నవ్వుతూ కోపాన్ని అణచటం నేర్చు కున్నాడు. ప్రత్యర్థిని హేళనచేసి కోపం పోగొట్టుకుంటాడు. విశాలాక్షి అనే భార్యలో అణకువకన్నా అహంకారమే కనబడింది శంకరానికి.

కొత్తల్లో విశాలాక్షి శంకరాన్ని ప్రేమచేతనే స్వాధీనం చేసుకోవాలని చూసింది. వినయం, అణకువ చూపిస్తూ, వొళ్లొంచి పనిచేసి, అతని పై అధికారం పొంది, యింటిమానేజ్ మెంటు అందుకోవాలని చూసింది. కాని ఒక్కయాడాది గడిచే సమయంలో, విశాలాక్షి చల్లేపన్నీరు, శంకరం మీదపడక, బూడిదమీద పడేట్టు చేయగలిగారు ఆడపడుచులు.

విశాలాక్షి పంథొమ్మిదవయేట హోమ్‌సైన్సుతో పట్టభద్రు రాలైంది. పండగ రాగానే అంతా వచ్చేవారు. తీపికారం చేసేది. రకరకాల ఫలహారాలు చేసి పెట్టేది.

'ఈ కారప్పూసలో వుప్పులేదు. మరీవేసింది. బియ్యప్పిం డి కలిపినట్టున్నావు. కటకటలాడు తున్నది. చందూ షాపులో తెచ్చిందెంత బావుంది? నోట్లో వేసుకోగానే కరిగిపోయింది. బం గారు తీగలాగా వున్నది. అవ్వలడ్డూ పాకం ముదర నిచ్చారు. లడ్డూ యిసకలాగా కసకసలాడుతున్నది. కాజా యిది? డాల్డా తోచేశావు. కొయ్యలాగా వున్నది. కొరికిచూడు. పులిహోరలో మవ్వులవపూ,అల్లం, యింగువా? అన్నీ వాడక్కరలేదు. సువా సనకి ఒకటే వాడాలి. అన్నం మరీ బిరుసై వరి పేకులల్లేవుంది మేమంత బిరుసన్నం తినలేము. అరగదు. ఈ ముద్దం కాయ

కూరలో నూనే దిమ్మరించేశావు. కాయ వేగేప్పటికి శనగపిండి ఘుమఘుమ లాడుతూ వాసన వస్తూ నూనె అయిపోవాలి. అదీ ముప్పంకాయ. నల్లగా మాడ్చేశావు" అంటుందో ఆడపడుచు. 'మామయ్యకు పులుపూ బెల్లం దట్టించిన కాకరకాయ ముట్టడు. బెండకాయ కూరమీద వసుపు చల్లరు. మరీ సన్నగా తరిగావు పులావులో వెల్లుల్లి గర్భాలు వేయకు. మేంతినం. జీడిపప్పు కురిడీలుగా వేయించి చివరికి వేయాలి. అసలు యేపుల్లీ వాడకుండానే స్వీట్ పలావ్ చేయొచ్చు. అంటుంది ఆడపడుచు కూతురు'

మూడవ ఆడపడుచు కూతురు భ్రమర. విశాలాక్షి యీడే ఆ పిల్లకు శంకరం దగ్గర బాగా చనువున్నది. యీ గుడ్డలు మామయ్యకు నచ్చవు. కట్ బనీను వేసుకోడు. రిబన్ చేసేయి అత్తా. లైట్ కలర్స్ యిష్టం మామయ్యకు, నేవీ బ్లూ వాడడు ఈ పేస్టు కాదు మామయ్య వాడేది, ప్రామిస్ వాడతాడు, ఇంత పెద్దది కొన్నావేం? యిచ్చేయి, షాంపూ, హేరాయిల్ గూడా యివికావు యిచ్చేయి నే తెస్తాలే" అనేది

రెండో యేడు వెళ్ళింది మూడవయేడు గడుస్తున్నది పండగముందు డబ్బు అందించాడు శంకరం, చీరలు తెచ్చి ప్రెజెంట్ చేసింది

'ఇది వెండి జరీయేనా? ఇదేం సిల్క్? ఇమిటేషన్ శిల్క్, ఈ లుంగీ పాత ఫాషన్, కొత్తవీ, గళ్లవీ, పూలవీ వస్తున్నాయి అని రిమార్కులు దొర్లాయి

తనకు యెవరూ మెచ్చరని తెలిసి బాధపడింది విశాల. మొగుడికిగానీ, తక్కినవారికిగానీ తనను గౌరవించాలని తట్టదు

అని తేల్చుకున్నది, రోజులు నెట్టేస్తున్నది ఓ నలుసు కలిగినా ఓ కాయ గాచినా, కడుపుపండినా బాధ మరచిపోయేది, అదీ లేదు నిరాశ కలిగింది

చేసే ఉద్యోగం నచ్చక శంకరం రిజైన్ చేసేశాడు బిజినెస్ పెట్టాడు. మోడరన్ పద్ధతులమీద నడపాలని విదేశంవెళ్లి, ఆ పద్ధతులు నేర్చుకురావాలని విదేశయానం పెట్టుకున్నాడు

డబ్బుకి లోపంలేదు, పెళ్లాన్ని వేడుకకోసమైనా, విశాలా విదేశం చూతువుగాని నువ్వూ గూడా వస్తావా? అనలేదు.

అఫిషల్ పేపర్సు రావాలి

విశాలాక్షి అక్కకి బ్లీడింగ్ ఎక్కువై తే, అపరేషన్ చేయాలన్నారు డాక్టరు, తోడూ, సహాయమూ కావాలిగనక, విశాల బావగారు ఉత్తరం వ్రాసి రైలు ఖర్చులకి డబ్బు పంపాడు,

ఆరాత్రి వైరొచ్చింది. అక్క హాస్పిటల్‌లో అడ్మిటయింది, విశాల వైరు చూపించింది

నువెళ్లు, నాకేం యిబ్బందిలేదు

నేనే వెళ్తా, అన్నది

విశాలాక్షీ అక్క లేచితిరిగేప్పటికి మూడు నెలలు పట్టింది విశాలే యిల్లు మానేజ్ చేసింది

'ఇంటికి వెళ్తాను బావా! అన్నది విశాల

కారు హారన్ విని బావ వీధివేపుచూశాడు శంకరం సూటుకేస్‌తో కారు దిగటం కంటబడింది, లోపలికొచ్చాడు. ఫార్మాలిటీస్ అయినాయి. వదినగారినీ తోడల్లుడినీ పలకరించాడు

పద్దకుడితో అన్నాడు.

'నేను విదేశం వెళ్తున్నాను. ప్లేన్‌లో వెళ్ళేది యీ ఊరు నించే. ఇంకా టైమున్నది. చూసిపోదామని వచ్చాను.'

'విశాలాక్షి అక్క జగదాంబ ఆశ్చర్యపోయింది. పెళ్లాన్ని పలకరించడు, ప్రైవేట్‌గా మాట్లాడడు. యెప్పుడొచ్చేదీ చెప్పడు యే దేశం వెళ్తున్నదీ చెప్పడు.

తోడల్లుడు విశ్వనాథమే నవ్వుతూ అన్నాడు. మళద:బ విశాల నువ్వు వచ్చేదాకా మాదగ్గరేవుంటుంది. నీకేమైనా అభ్యం తరముంటే చెప్పు మీ వాళ్ళ దగ్గర దింపివస్తా.'

'నా కేం అభ్యంతరంలేదు. దానిష్టంయెక్కడుంటేయేమిటి అంటూనే లేచాడు.

'భోజనం చేసి వెళ్లు. ఇంకా గంట టైమున్నది.'

ఇద్దరూ డైనింగ్ టేబుల్ ముందున్నారు, విశాలే అన్ని ఆమర్చి, వడ్డన చేసింది.

2

విశాలాక్షి దిగులుగా మౌనంగా కనబడేది. అక్క జగ దాంబ, 'పోనీ యేదైనా పరీక్షకి చదవ్వే విశాలా! మరిది వచ్చే జాడలేదు. చిక్కిపోయి పాలిపోతున్నావే విశాలా! అన్నది. భర్తను సంప్రదించింది.

హోమ్‌సైన్సులో యెమ్మెస్సీ లేదు. జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రంలో సీటురాలేదు. లైబ్రరీ సైన్సెస్ చదవనన్నది విశాల.

'పోనీ లా చదువుతావా! నేను మీ ఆయనకు ఫోన్‌చేస్తా, లేదా లెటర్ వ్రాస్తా' అన్నాడు బావ.

శంకరానికి రాశాడు.

మా వాళ్ళకి రాస్తే డబ్బు పంపిస్తారు. చదవమనండి. అని శంకరం రిప్లై వ్రాశాడు.

'నేను వ్రాయినా డబ్బు పంపమనీ, నువ్వే వ్రాసుకుంటావా విశాలా? బావ అడిగాడు.

విశాల మౌనంగా చూసి తల అడ్డంగా తిప్పింది. విశ్వనాథమే విశాల వదినగారికిరాశాడు. జవాబూలేదు, డబ్బూలేదు నవ్వి ఊరుకున్నాడు.

విశాలాక్షికి లా డిగ్రీ అలాగ్గా వచ్చేసిందిగానీ, భర్త శంకరమే గగనమైనాడు. వుత్తరాలూ లేవు.

శంకరమింకా విదేశంనించిరాలేదని విన్నాడు విశ్వనాథం విశాలను తనకు తెలిసిన గొప్ప అడ్వకేట్ వద్ద అప్రెంటీస్‌గా చేర్చాడు. అదీ పూర్తి చేసింది విశాలాక్షి.

గొప్ప అడ్వకేట్‌గారు విశ్వనాథంతో అన్నాడు.

బాగానే వాదిస్తుంది విశాలాక్షి. తనంతట తాను కేసులు పట్టగలదు. పోనీ యేదైనా కంపెనీకి అప్లయి చెయ్యమనండి. జాబ్ వస్తుంది. నేను రికమెండ్‌చేస్తాను.

శంకరం విదేశంనించివచ్చి, సరాసరి యింటికెళ్ళిపోయాడని వార్త అందింది విశ్వనాథంగారికి.

విశాలాక్షిని ప్రయాణం చేయించి, అక్క, బావా వెంట బెట్టుకెళ్ళి భర్త వద్ద దింపి వచ్చారు. వారిద్దరికీ మర్యాదలు బాగానే జరిగాయి.

పుట్టుకతో వచ్చిన అలవాట్లు పుడకలతోనే గాని పోవనే సామెత. సత్యమేననిపించింది విశాలకి. శంకరంలో మార్పు లేదు. ఇంటి పరిస్థితులలోను మార్పులేదు. కాకపోతే నాగరికత హెచ్చి, ఖర్చు పెరిగింది. వచ్చేపోయేఅతిథీ అభ్యాగతీ హెచ్చారు. యెవరి కోరిక తీరాలన్నా శంకరానికి కాస్త తైరుపోస్తే చాలు వని తెలవేలుతుదిది. కొత్తగా తెలిసిందేమంటే, బిజినెస్ మోడరన్ పద్ధతులమీద నడపాలని రిసెప్షనిస్టు, టైపిస్టు, సేల్స్‌గళ్‌ని వయసూ, అందమూ, చదువూ వున్నవారిని నియమించారు. సీతాకోక చిలకల్లా ఉంటారు.

నిరాదరణవల్ల విశాలాక్షీ ముడుచుకుపోయి వడలిపోయిన పువ్వులాగా అయింది.

పిశాలను నొప్పించాలనీ, ఉడికించాలనీ, బంధువులే యెదుటే అనేవారు. అందమూ, వయసూ వున్నవాళ్ళకే శంకరంతో పనిబడుతుంది. కొంతమంది తల్లులైనారు. నువ్వున్నా వనీ, లాభంలేదనీ, కొంతమంది పెళ్లిళ్లు చేసుకున్నా వారినీ ఆపేక్షగానే చూస్తుంటాడు శంకరం,

అర్థంలేని వెలితినవ్వు నవ్వించివిశాల, అసూయా, ద్వేషం కలుగుతున్నాయి మనస్సులో. పుండుమీద కారం చల్లినట్టు ఆడబడుచులు.

సంతానం లేకపోవటంలో నీదేలోపం. డాక్టరుచేత పరీక్షించుకో, చూస్తూకూచుంటే యీడుదాటిపోయి గొడ్రాలువౌతావేమో అని నొప్పించి వెళ్లారు.

విశాలాక్షి కొయ్యబొమ్మలాగా నిలబడుతుంది, కన్నార్పకుండా గుడ్లగూబలాగా చూస్తుందన్నారు, కీలుబొమ్మలాగా పనిచేస్తుంది పెద్దవదిన,

నాకివాళ ఒంట్లో బాగోలేదు, వంటచేయి అంటుంది.

కిమ్మనకుండా పని అందుకుని, స్నానంచేసి వంటచేసి వడ్డన చేసేస్తుంది

రాత్రికి పొద్దుబోయి శంకరం వస్తాడు

ఇవాళ వంట నువ్వు చేశావుటగా, యేమేం చేశావు? ఏదీ ఇలావట్రా, మాంచి ఆకలి వున్నది అంటాడు లుంగీకట్టి, తువాలు వేసుకుని బల్లముందు కూచుంటాడు,

విశాల అన్నీ అమర్చి, వడ్డనచేసి, అన్నీ అందుబాటులో వుంచి దూరంగా నిలబడుతుంది, నవ్వదు, చూపులో చూపు కలవదు, పక్కకి చూస్తుంది, యేదయినా కావాలంటే మారు వడ్డిస్తుంది, వెళ్లిపోదు

శంకరం పెద్దక్క శామలాంబ లేచివచ్చి, పక్కన కూచుని విసురుతూ అన్నది

ఇంటిమీద గాలి మళ్లిందేమోరా తమ్ముడూ? అప్పే అలవాటు, అప్పాబావను చూడాలని కుతిబుట్టిందేమో, ఇది నాఇల్లు

వీళ్లు నా వాళు అనుకోవటం యెప్పటికి అలవడుతుందో, పిలిచి పెడితేగాని అన్నంగూడా తినటంలేదు, హాయి వడుకుంటుంది

యేం? దింపమన్నావా? తల కదిలిస్తు శంకరం అడిగితే, విశాలకి అతని గొంతులో నిరాదరణ, నిర్లక్ష్యం గర్వం వినిపించాయి, తల ఆడిస్తుంటే పొగరుమోతులాగా కనిపించాడు

వెళ్లాలనుకుంటే నేనే వెళ్లగలను, మీరు విదేశంనుంచీ వచ్చానని నాకురాశారా? నన్ను తేవటానికి వచ్చారా? అనిఅంది యేడుస్తే భర్తా, వదినా నవ్వుతారని గిరుక్కునతిరిగి బెడ్‌రూమ్ వేపు వెళ్లింది.

అప్పా, తమ్ముడూ ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు

## 3

రైలు వచ్చేవేళని తెలిసి, కారు హారనినబడి, జగదాంబ యెవరు వచ్చి, వుంటారా? అని పరిగెత్తుకొచ్చి, తలుపు తీసింది యెదురుగ చెల్లెలు విశాల చేతిలో పెద్ద లెదర్‌కేస్‌తో నిలబడివుంది

ఉత్తరమన్నా వడేయకుండా వచ్చావేమేవిశాలా? రెండు ముక్కలు రాసి వడేస్తె స్టెషన్‌కి కారువంపేదాన్ని. కొంత ఆశ్చ శ్యంతో వాకిటిలో నించోబెట్ట అడిగింది.

యేదీ అక్కా! భర్తగారు పొద్దున్నే బిజినెస్ పనిమీద సిటీకి వెళ్ళారు. నేను మెయిల్ అందుకున్నా. తమ్ముడింటిలో లేడుగదా అనే భరోసాతో వదినగారు మరీ రెచ్చిపోతారు. అయ నుంటే నాటకమాడుతూ కొంతయినా వెరుస్తారు. వదంతులు నీ

డాకా వచ్చి ఉండాలే. యేం చేయటమా అని ఆలోచిస్తూ బయలుదేరాను.

జగవాంట కళలు తరిగిన చెల్లెలు మొహం చూసింది. చేతిలో సూట్‌కేసందుకున్నది.

'అయ్యో! వాకిట్లోనే నించోబెట్టి గిగ్గదీశాను. మతిమాలిన పని. లోపలికిపోదాం రా; కిరాయి చెల్లించావా?' అన్నది.

విశాల తలూపింది. ఇంటిలోకివెళ్ళి తలుపేసుకున్నారు. స్నానం అయింది. తీరిగ్గా కూచుని అక్క అడిగింది.

'బిజినెస్ బాగా రన్నవటంలేదూ? మనిషికేం జ్ఞానం కలగలేదూ? విదేశాలు వెళ్ళివచ్చాడుగా మరిది, భార్య నెట్లా ట్రీట్ చేసుకోవాలో నేర్వలేదా?'

నా విషయంలో కలగనట్టే ఉన్నది. వ్యాపారమూ, దాని మీద లాభమూ గూడా అంతంత మాత్రంగానే వున్నది. అన్నీ స్వంతంగా అజమాయిషీ చేసుకోరు. నన్ను చూడనివ్వరు. అసలు కలుగజేసుకోనివ్వరు. గొప్పలకుపోతారు. దర్పంజాస్తి బావలను, అక్కలను మేనల్లుళ్ళను నమ్మినట్టు నన్ను నమ్మరు 'వాళ్లు చూస్తున్నారుగా. వాళ్లుదొంగలేంగాదు. అని నవ్వుతారు తాళాలు వాళ్ల చేతుల్లోనే తిరుగుతూ ఉంటాయి' అయిష్టంగానే చెప్పింది విశాలాక్షి.

నీ స్వంత ఖర్చులకనీ 'బీరువాలో డబ్బున్నది తీసుకో అని తాళాలివ్వడూ అప్పుడు తాళాలు తిరిగి యివ్వకుండా పట్టి యాల్సింది'.

తాళం చెవులదాకా యెక్కడ అక్కా! డబ్బు అడిగితే అక్కనడిగి తీసుకో అన్నారు. కళ్ళ తడి అవుతుంటే తల వంచు కున్నది విశాల.

మీరు విదేశంలో ఉండగా మీవాళ్లకు వ్రాసి తెప్పించుకో మంటే వాళ్లు పంపుతారు అంటే బావగారు వ్రాస్తే, జవాబూలేదు డబ్బూలేదు అని గుర్తు చేయకపోయినావా? మర్యాదగా వుంటే లాభం లేనప్పుడలాగే చెయ్యాలి.

'కొన్ని సత్యాలు మొహంమీద అనలేను, యెంతయినా మొగుడుగదా? నొప్పిస్తానేమోనని చూశాను" పేలవంగా నవ్వింది విశాల.

"దానినే మెతకతనమంటారు. వాళ్లు వెరిచారా? సంతానం కలగకపోవటానికి కారణం నీలోఏమేననీ డాక్టరుకి చూపించుకో మనీ నీ మొహంమీదే నిన్ను అనలేదూ?

"ఆయననలేదని చూస్తున్నా. పిల్లలు కలిగితే యింటికి తేరూ? నీకు బావవెరుస్తాడు. అందరి మొగుళ్ళూ భార్యలకు వెరుస్తారా? అని వినీవినపడకుండా అంటూలేచింది విశాల. అక్కా లేచింది.

చెల్లెలుకాపురం గడ్డలవుతుందేమోననీ ఒంటరిదౌతుందేమో ననీ, వృద్ధాప్యం పొంచివుండి పులిలాగా బడిననాడు విశాలను చూచేవారుండరేమోనని అక్క జగదాంబ భయపడింది. ఆలో చించింది. దీపావళీ పండగ దాకా వేచి చూసింది,

'నేను గూడా వస్తా విశాలా! యిద్దరం పోదాం, మరిది మారి మంచిగా ఉండకపోతే నా వెంట తెచ్చేస్తానిన్ను. ఇంక

ఆ పూసె త్తను. వెళ్లమనను. డిగ్రీ వున్నదిగదా,' అని మంచి చెపుతూ బయలుదేరదీసింది.

నరక చతుర్దశినాడు వెల్లారు. శంకరం వదినగార్ని గౌరవంగా చూసి సరసమాడాడు.

మా అన్నగారు చాలఅదృష్టవంతులు కల్చరున్న భార్య లభించింది.

'జగదాంబ చూస్తుండగా విశాలాక్షిచేతికి నోట్లకట్టయిచ్చి కారులో తిప్పాడు. బజారు తీసుకెళ్లి, మార్వాడీ షాపులో చీరలు సెలక్ట్ చేసుకోమన్నాడు.

పండక్కి శంకరంవేపు వారూ వచ్చారు. స్నేహంగానే మసిలారు. రకరకాల పిండివంటలూ ఘుమఘుమలాడాయి. ఇంటిలోనూ, యింటిముందూ దీపాలు పెట్టారు. రాత్రి పదిన్నర వరకూ టపాకాయలు పేల్చి, వెలిగించారు. పండగ వైభవంగా గడిచిపోయింది.

జగదాంబ నమ్మలేకపోయింది. తన చెల్లెలే పెడసరంగా వుంటున్నదేమో, నలుగురిలో మసలటం చాతకావటం లేదేమో? అనుకున్నది. పిల్లలనుపరీక్షలకి తయారుకావాలి వచ్చేయమని భర్త వ్రాశాడు.

వెళ్తాను మరిది? అని ఉత్తరం చూపించింది.

శంకరం స్లీపర్‌లో బెర్త్ రిజర్వ్ చేయించి, టికెట్ తెచ్చి వదినగారికి యిచ్చాడు. కారులో తీసికెళ్లి రైల్లో కూచోబెట్టి వచ్చాడు.

విశాలాక్షికి వింత కలిగింది. మారినట్టున్నాడే మొగుడు అనుకున్నది. కానీ నెల తిరక్కుండానే బండి గాడిలో పోతున్నట్టుగానే కనబడింది.

శంకరం యిప్పుడు పైప్ తాగుతున్నాడు. పడగ్గదిలో సరసం విరసమైంది. పరాయి ఆడపిల్లల్ని, పరస్త్రీలనీ వారి రూపాలనీ వర్ణిస్తూ, వారి తళకు బెళకుల విలాసాలూ, వారు తన కోసం యెట్లా తపిస్తున్నదీ, చివరికి యెట్లా మీద బడిందీ, ఒళ్లో కూచున్నదీ నవ్వుతూ చెప్పాడు.

అయ్యో! యెక్కడ కూచుంటే యేమిటీ? అని కులుకుతూ వచ్చి, నలుగురెదటా నావొళ్లో కూచున్నది. నామీద క్రష్‌వున్నదిట అని వీపుమీద రాస్తూ అన్నాడు.

"రేపు నా హబ్బీ కాంపు వెళతాడు. ఇల్లంతా బావురుమంటుంది. చెస్ ఆడుదురుగాని రండి, నేను కోటీకి వెళ్లాలి. మీరు కొత్తయెత్తులు చూపుదురుగాని, అంటుంది. తానే వచ్చి తీసుకెడుతుందిట. అని వాటేసుకున్నాడు విశాలను. తన మగసిరిని పొగడు కుంటున్నట్టు అర్థమైంది విశాలకి.

ఇంకా మీరిపోవటం, తెంపరితనం చూసింది విశాల. ఆఫీస్ నించి వస్తు ఆడపిల్లల్ని వెంట తెచ్చుకున్నాడు.

వీళ్లను దింపివస్తా, అంటూ వెళ్లి లేటుగా వచ్చాడు. చివరి దశ వచ్చింది. తానొక్కతే డబుల్ బెడ్‌మీద రేయి గడిపింది,

దేనిచేత ఆకర్షింపబడుతున్నాడూ అని చూసింది. బంగారం ధర హెచ్చిపోవటమూ చూసింది. తన నగలు కొన్ని అమ్మి

మంచి మోపెడ్ కొనుక్కున్నది. పాంటూ, షర్టూ ధరించటం నేర్చింది. చెవులకి రింగులూ, జుట్టుకి నూనెరాయక సరిక్రొత్త అలంకరణ చేసుకున్నది,

వదినగారూ! బజారునించీగానీ, మార్కెట్‌నించీకానీ, మీకేమైనా కావాలా? మీ తమ్ముడి గళ్‌ఫ్రెండ్ షీలాని దింపటానికి వెడుతున్నా. యింటిలో లేరా! అని యేడుస్తున్నది. కృతంగ నవ్వుతూ వూగిసలాడుతూ అడిగింది.

అలా తిరుగుతూ మెయిన్‌రోడ్‌మీద శంకరానికి కనబడింది ఇంటికి వచ్చాక కసిరాడు.

అదెందుకు కొన్నావు? మగవాడల్లే ఉంటావు. అన్నాడు కారు డ్రైవ్ చేస్తే, స్త్రీలాగ వుంటానా? మగ డ్రైవరల్లే వుండనా? మీవారి కేంపనిబడినా తీసికెళ్ల వలెను. షాపింగ్ అయే వరకూ కారుపక్కన నిలబడి కనిపించాలి. రోజుకు ఎంతలేదన్నా అరుసార్లన్నా కారునడపాలి. అప్పుడు మగవాడిగ కనబడనా? అని రాని నవ్వు నవ్వుతూ నటిలాగ వుంది

ఇపుడు రెండింటికి లైసెన్సులుకట్టాలి, పెట్రోలు రెట్టింపు అవుతుంది

నా వాహనం నే భరిస్తా అంది, మొండిలాగ కనబడింది అంటే యేమిటి? నీ ఖర్చులన్నీ నువ్వే చూసుకుంటానంటావా? చూసుకో, అంత డబ్బుంటే వంటమనిషిని పెట్టుకో

తప్పకుండా చూసుకుంటాను, నాకు వంటమనిషి అనవసర, నేను లిక్విడ్‌మీదున్నాను, ఈ లావంతా తీసేసి, మీవా

కళ్లతో నాజూగ్గా వుంటా, ఆపసోపాలూ పడుతూ పనిచేస్తున్న
ఆ నవ్వులో తెగువతనం కనిపించింది

'నా పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నదే. విడిగా ఉందామా? అని ఆలోచిస్తూ, మరికొన్నాళ్లు వస్తాయించింది. ఈ మాటు విశాల వోర్పుకి పెద్దపరీక్ష వచ్చింది. శంకరం బోజమ్ ఫ్రెండ్ట్యుటోరియల్ కాలేజీ రన్‌చేస్తున్నాడు. పెరాల్‌సిస్ వచ్చి డాక్టర్లు బాగా రెస్టు తీసుకోవాలి అన్నారు. కాలేజ్ మూసేయటం యిష్టంలేదు. లాస్ట్‌టెర్మ్ నడుస్తుంది. పిల్లలు పరీక్షలు రాసి తీరాలి. పర్సంటేజ్ రావాలి. పిల్లలకి రాంక్ రావాలి. అరవై శాతం పైగా మార్కులు రావాలి. అప్పుడే కాలేజ్‌కి పేరూ, మంచిస్టేలగ్గా వస్తాయి. హఠాత్తుగా మూసేస్తే ట్యూటర్స్ యెక్కడికి పోతారు. శంకరం సమర్థుడని ఫ్రెండ్ తన కాలేజ్ మేనేజ్ చేయమని అప్పగించాడు

స్టూడెంట్స్ యింటికేవస్తున్నారు. ఇంట్లోవారూ, వంటామె శంకరం ఆ వచ్చిన పిల్లల్ని ముద్దుచేస్తున్నారు, పొద్దుపోయేదాకా వుండి పెడితే అన్నంగూడా తిని పదకొండూ, పన్నెండూ గంటలకు బయలు దేరుతారు. ఇల్లుదూరమని శంకరం దింపటానికి వెళ్తున్నాడు. విశాల నెవరూగమనించరు. అన్నంతిన్నదా లేదా అని గూడా గమనించరు.

స్వంత యింటిలో దూరపు బంధువులాగా వున్నాను అని నవ్వుకుంది విశాల.

వూహించనిది వచ్చింది, 'బావకు ఎటాక్ వచ్చింది' అని జగదాంబ విశాలకి వైరిచ్చింది. ఆవైరు పట్టుకెళ్ళి నిద్రకొరుగుతున్న శంకరానికిచ్చింది విశాల.

నువ్వు వెళ్ళు. మీ అక్క వుండమన్నా న్నాళ్ళుండు. నువ్వు లేకపోతే యిక్కడ యిబ్బందేమీ వుండదు. నాకు తీరికాలేదు వీలూకాదు. బిజినెస్ కాక పిల్లలు పరీక్షకు అప్పియర్ అయ్యేట్లు చూడాలి. బాధ్యత కనబడటంలా? అని నవ్వి వెళ్ళిపోయాడు.

"వెళ్లి త్వరగారా! పోనీ నేనూరానా? పోదాం పద" అన లేదని విశాల నొచ్చుకున్నది. పెద్దవదినగారితో అంతాచెప్పింది

'నువ్వుంటే కాస్తన్నా వెరుస్తాడేమో తమ్ముడు. నువ్వు వెళ్లిపోతే మరీ స్వేచ్ఛగదూ తమ్ముడికీ, అని దీర్ఘం తీసింది. నేనూ వచ్చి చూస్తా పద అంటుందేమో వదినగారు అని ఆశతో చూస్తే అదీ నిరాశే అయింది విశాలకి.

మీకే నయంగదూ వదినగారూ! తమ్ముడి పిల్లల్ని యెత్తుకుని ముద్దాడచ్చు. నా వల్ల మీకా యోగం లేదు' అనేసి బెడ్ రూమ్‌లోకి పరుగుతీసింది.

4

రైలులో స్నేహితురాలూ క్లాస్‌మేటూ సుహాసిని కలిసింది ఆ క్లాస్‌మేట్ యింకా పెళ్లాడలేదు.

"గృహస్థాశ్రమం బాగుందా విశాలా? అర్ యూ హేపీ? అన్నది.'

ఆశ్రమం బాగానే వున్నదిగానీ, గృహము యీజ్ ఆన్ రి క్స్. అని నవ్వింది విశాల.

సుహాసినిసేర్పుగా నొప్పిగలక్కుండా మాట్లాడిస్తూ అంతా రాబట్టింది, సింపతీచూపించి. కానీ నిరాశ అనేదికలగనీయలేదు

పరిస్థితుల్నీ తనవారినీ గెలవటం శంకరానికి చేతకాలేదని వివరించింది.

అంటే విశాలా, లౌక్యం, టక్కరితనం రావని అర్థమవుతున్నది. శంకరంగారు చివరికి విచారిస్తారు తప్పదు. యేదో గొప్పతనం సాధిస్తున్నామనుకొని, దేశం కోశమనో, సంఘోద్ధరణ చేస్తున్నామనో అనుకుంటూ పెళ్ళి మానుకున్న వారుగూడా చివరికి విచారిస్తారు. కాని పైకి తేలరు. కొంతమందికి భార్యను కించపరుస్తూ, తనవారిని గొప్పగా గౌరవంగా చూసుకోవటం గౌరవంగ తోస్తుంది. భార్యదాసు అనిపించుకోవటం నామోషీగ వుంటుంది. ఇంతోటి పెళ్లాం యెవరికీ లేనట్టు దానికి బ్రిహ్మరథం పడుతున్నాడు అని తోడబుట్టినవాళ్ళంటారని వెరుస్తాడు.

నువు బందరు రా విశాలా! అడ్వొకేడ్ రంగనాథంగారు పెద్దవారయినారు. తొంభయియేళ్ళు. అరోగ్యం బావున్నా చాల పెద్ద ప్రాక్టీసుఅది. అన్నీ పట్టలేక అడిగిన వారికి అందజేస్తూ వుంటారు. ఫీజులో తక్కువశాతం తాను తీసుకుని, తక్కినది కేను గెలిపించీనవారికిచ్చేస్తారు. తప్పక రా! అంటూ చేతిసంచీ తీసి, తన అడ్రిసున్న కార్డు విశాలకి యిచ్చింది.

మీ బావకి బాగ నయమయ్యాకనే రా. మరిచిపోకు ఆ ప్రాతివత్యం వల్ల యేమీ లాభంలేదు. శూన్యం చూస్తావు. నీ విలువ శంకరంగారికి తెలిసిరావాలి. చాల చురుకుగ ఉండేదానివి స్టూడెంట్ దశలో. మందమతిలాగ అవుతున్నావు. నేను నీ కోసం యెదురుచూస్తుంటాను. తప్పకరా, కేసులకేం లోపం వుండదు. గుర్తుంచుకో, జంక్షన్‌లో దిగిపొయింది సుహాసిని

విశాలాక్షి కలవరపడి పోయింది, సుహాసిని ఊపే చెయ్యి కనబడేంతవరకూ చూసింది, రైలు వేగం అందుకుంది

5

విశాలాక్షి ప్రాక్టీసు పెట్టుకున్నదిట తమ్ముడూ! వినేవుంటావు, వాళ్ళ అమ్మమ్మ పోయిందనీ, ఆమే వీళ్ళని పెంచి, పెళ్ళిళ్లు చేసిందనీ వెళ్లాను,పరామర్శించి, నాల్రోజులున్నా మాటల్లో కానీ, చేతల్లో కాని కలుపుగోలుతనంలేదు, అదిపల్లెటూరు, తాలూకా అన్నా కాదు, పెంగొల్లు వెళ్లి అమ్మమ్మకి చివరిరోజులలో దగ్గరుండి సేవ జేసిందిట నీ పెళ్లాం, వాళ్లక్క యింటిదగ్గరెవరూ లేరని వెళ్లిపోయిందిట, విశాలే చివరివరకూ తోడుంది, అందుకని వాళ్లమ్మమ్మ తనకు పసుపు కుంకంకింద వచ్చిన ఆరెకరాల మాగాణీ భూమి, పెంగుల్లులో పెంకుటిల్లూ, విశాలకే చెందేట్టు వీలునామా వ్రాయించి సంతకాలు చేయించి యిచ్చిపోయింది సాక్షి సంతకాలూ, రిజిస్ట్రేషను చూసిన అప్పులక్కాయి విశాలాక్షి వీలు వ్రాయించి. తనకి చెందేట్టు చేసిందని అందుకే చివరకు ఉందని చెప్పారనుకో, నేనునమ్మలేదనుకో, మా విశాల అట్లాంటిది కాదని చెప్పాను, దాని మొదటి గోరోజనం వదల్లేదు, అమ్మమ్మ యిట్లా యిచ్చిందని మాటవరసకయినా నాతో అనలేదు తమ్ముడూ, పట్టి కూబి చూపే దెయ్యపు చూపు, వచ్చేస్తుంటే నిలబడి చూసింది, స్టేషన్కయినారాలేదు, పెద్దక్క శామలాంబ భోజనము పెట్టి రోధించి కమ్మని నెయ్యి, గడ్డపెరుగూ వేసినది

శ్యామలాంబ కొడుకు సన్యాసిరాజు, బి,ఏ, యేడేళ్లు దేకినా గ్రాడ్యుయేటు అనిపించుకోలేక వదిలేశాడు, సినిమాలు తీయాలని,

స్నేహితులు పురెక్కించి షేర్లు అడిగారు పెట్టాడు. ప్లాప్ అయి నవి. పెట్టుబడి గూడా రాలేదు. ప్లాట్లుకొని అమ్మి లాభాలు చూడా లనుకొన్నాడు. మరీ సిటీకి చివరకావటం వలన కొనుగోలుదార్లు రాలేదు. యెట్లాగో వదిలించు కున్నాడు. ఆ డబ్బుతో వైనుషాపు ఓపెన్ చేశాడు. దేశీసరుకు కన్న ఫారిన్‌సరుకు యెక్కువ డబ్బు తెస్తుందని ట్రైవేస్తుండగా పట్టుబడ్డాడు. మెళకువలు తెలియవు ఆ కేసులోంచి గట్టెక్కేప్పటికి డబ్బంతా హరించుకుపోయింది.

తమ్ముడు శంకరం, మరదలు విశాలా సంపాదనా పరుల యినారని చూసింది.శామలాంబ మరదలు, వెళ్ళద్దంటే వెళ్ళింది తిరిగి రాలేదు. అక్కసుకి అవుట్‌లెట్ దొరికింది. తమ్ముడు తన పక్షమే. వడ్డించేవాడు మనవాడే అని చూసింది.

సన్యాసిరాజు రెడీమేడ్‌గుడ్డలు, కట్‌పీసెన్ షాపూ పెడతా ననీ, డబ్బు కావాలనీ అడిగాడు తల్లిని. ఈవ్యాపారంతోసన్నా పైకి తేలుతాడేమో తన సుపుత్రుడు అని తల్లి ఆశించింది. తమ్ముడిని పురికొల్పి, మరదల్ని తెప్పించాలి. స్వంతవూరూ, స్వంత యిల్లూ వుండగా పరాయి ఊర్లో, పరాయిచోట ప్రాక్టీస్ చేయటమేమిటి? ఇంటికి రమ్మనాలి.

## 6

ఆనంద్ శంకరం ఫ్రెండ్. ఫ్రిజిడయిరూ, సీలింగ్‌ఫేన్లూ టేబిల్ ఫాన్లు, స్టాండు ఫాన్లు, గూస్‌నెక్ దీపాలూ, గోద్రేజ్ బీరు వాలు వ్యాపారం పెట్టాడు. పెట్టుబడిలో నాలుగోవంతు శంకరం యిచ్చాడు. ఆనంద్‌కి న్యుమోనియా వచ్చిందనీ, హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాననీ,ఆనంద్ భార్య వివరాలువ్రాస్తూ రూమ్ నంబ

రూ, వార్డు నెంబరూ వ్రాసిందిలలిత. తన భర్తకి శంకరమంటే, చాలా ఆపేక్ష అని వ్రాసింది.

శంకరం ఉత్తరం అందుకుని, బందరు వెళ్ళి హోటల్‌లో దిగాడు. సాయంత్రం హాస్పటల్‌కి వెళ్లాడు. ఆనంద్‌కి నిమ్మళించింది, లేచి కూచుని ఉన్నాడు. శంకరం దయగా మాట్లాడాడు లలితను సింపతైజ్ చేశాడు.

రౌండ్స్‌కి డాక్టరు రాలేదింకా, లలిత బ్రెడ్ తినిపించి కాఫీ తాగిస్తున్నది. శంకరం కుర్చీలో ఉన్నాడు. అతనికి అందించింది ఆపాయంగా మాట్లాడి నవ్వించాడు శంకరం.

ఆనంద్ శంకరాన్ని పరిశీలనగా చూసి అన్నాడు.

'నీముఖం బాగా వాడిపోయింది బ్రదర్! ఉత్సాహంగా లేవు. వదినగారు కోపగించి వెళ్ళిపోయి రాలేదని బెంగ పెట్టుకున్నట్టున్నావు' అని చల్లగా నవ్వాడు.

"అదేంలేదు ఆనంద్! యెండవల్ల అట్లాఉన్నాను. ఆరోజు నేను బయలుదేరుదామంటే హెవీ వర్క్ వున్నది. అది త్వరగా పూర్తిచేసి బయలుదేరాను. అందుకని టైర్డైనట్టు కనబడుతున్నా

'నా దగ్గరా నీ మాయమాటలు, గాలి కబుర్లు అందుతూనే వున్నాయి. ఖర్మ బాగోలేనప్పుడు కొన్ని మెట్లుదిగి, కాళ్లు పట్టుకుంటే కాలం కనికరించి కలిసివస్తుంది, వసుదేవుడంతటి వాడు గాడిద కాళ్లు పట్టుకుని పని నెఱవేర్చుకున్నాడు."

భార్యని చూసి రావాలని ప్రోత్సాహమిచ్చాడు ఆనంద్.

శంకరం ఇబ్బందిగా చూశాడు.

'కొంతమంది కొన్ని పనులు చేయలేరు' అన్నాడు. ఆనందు వదల్లేదు. "పోనీ పూరికే దర్శనమిచ్చి రా, మనిషి సాయం కావాలంటే లలిత వస్తుంది.

మొగుడి మాటలు వింటూనే లలిత అన్నది.

"తప్పకుండా వస్తాను బావగారూ! విశాలాక్షి అక్క బాగా వాదిస్తుందని చెప్పుకుంటారు. కేసు గెలుస్తుందా? లేదా చూసే పట్టుతుందనిచెప్తున్నారు. ఇంతమటుకు ఆమె పట్టినకేసుఒక్కటీ ఓడిపోలేదు బావగారు. మొన్న నే చూస్తుండగానే ఒక క్లయింటుతనకేసు గెలిపించిందని పదిచేల విలువచేసే నగయిచ్చింది అక్కకి. అక్క 'నగ నాకెందుకండీ తీసుకోండి' అన్నది. క్లయింటు 'కాష్ డ్రా చేయాలి. ఇది నా స్వంతం. తీసుకోండి అని అక్కడుంచి నమస్కారం చేసి వెళ్ళింది' కళ్లు రెప్పతూశల కదిలిస్తూ గర్వంగా చెప్పింది.

'నిన్ను గుమాస్తాగా పెట్టుకోక పోయిందీ? ఇప్పుడు పది వేలకి యెంత బంగారం వస్తుందీ? ఒక బంగారుగాజే పదిహేను వందలు. డైమండ్ యియర్ రింగ్స్ పదివేలు' తీసిపారేసినట్టు చెయ్యి తిప్పాడు శంకరం.

ఆనందు విచారంగా చూస్తూ, దణ్ణం పెడుతూ అడిగాడు. జిగురులాగా వదల్లేదు.

'పోనీ నాకోసం వెళ్ళరా బ్రదర్! జీవితం అమూల్యమైనది పాడుచేసుకోకు. ఒంటరితనం భరించలేం.' రమణమహర్షి

ఉడతల్ని గూడా గౌరవంగా చూసేవాడట. వెళ్ళను అంటావేమో పోనీ నేనూనీతో వస్తా. సగం ఖర్చులు నేను భరిస్తా" అని మంచం దిగబోయాడు.

"వద్దులే శంకరం వారించాడు, లేచాడు గుడ్ బై చెప్పి, హోటల్‌కి వెళ్ళాడు. విశ్రాంతి, స్నానం, కాఫీ అయినాయి. విశాలాక్షితో మర్యాదగానే వుండి, రాజీ పలుకులు పలికి యింటికి తెచ్చుకుందామని బయలుదేరాడు. పెద్దక్క గూడా మరీ మరీ చెప్పింది ఇంటికి తెమ్మని.

లలిత అడ్రస్ రాసి యిచ్చింది. ఇల్లు తేలిగ్గానే కనుక్కున్నాడు. బల్లగూడా కంటబడింది. ఆటోవాలా త్వరగానే తెచ్చాడు

లోపలి కడుగు పెట్టాడు, అడుగులో హంసపాదు, డ్రాయింగ్ రూమ్‌లోనే మంచి అందగాడు, వయసులో వున్నవాడు, సెంటు వాసన విరజిమ్ముతున్నవాడు, సిల్కు కర్చీఫ్ జేబులోంచి తొంగి చూస్తున్నవాడూ నిలబడి విశాలాక్షివంకే చూస్తూ వాగుతూ వుండడం కంట బడింది, వాడి వేలి రవ్వవుంగరం మెరిసింది, మగసిరి చువ్వలాగా వున్నాడు. అందమైన క్రాపూ శంకరం అడుగుల చప్పుడు విని తల తిప్పి చూశాడు. క్లయింటు అనుకున్నాడు,

'దయ చేయండి అలా కూచోండి అని సోఫా చూపాడా యువకుడు శంకరానికది వెక్కిరింతగా తోచింది.

శంకరం కూచున్నాడు. విశాలాక్షి మాత్రం మామూలుగానే వుండిపోయింది తనను చూడగానే లేవలేదు ముఖం వికసించలే. బ్యూటీపార్లర్‌కి వెళ్ళివచ్చి నట్టున్నది మనిషిదు

నేను భీమా సంస్థలో పని చేస్తున్నానండీ! ఈ తరహా భీమాకు ఆదాయపు పన్ను యింకా వేసేశక్తి వున్నదనీ మేడమ్‌కి విశదీకరిస్తున్నా. వడ్డీగా డబ్బులాగి ఫ్రిజ్, ఫాన్ లాంటివి కొనుక్కోవచ్చు ఇల్లు కట్టుకోడానికి అప్పుయిస్తారు. వాయిదాల పద్ధతిమీద నిదానంగా తీర్చవచ్చు అదీ దీనివల్లలాభం మీరుకూడా పాలసీ తీసుకోండి దయచేసి, నేను మీకా వివరాలన్నీ చెప్పి పన్లు చేసిపెడతా అని ఆ యువకుడు శంకరానికి తననుతాను పరిచయం చేసుకున్నాడు. తన సమర్ధతా చెప్పాడు ఇప్పటి పదిలక్షల పాలసీలు తీయించుట, తన విజిటింగ్‌కార్డు తీసి శంకరానికందించాడు. నమస్కారం చేసి కూచున్నాడు

'నాది చాలా చిన్న కేసు. నా స్థలంలో పక్కవాడు గోడ కట్టాడు. నేనూళ్లోలేను వన్‌మీటర్ స్థలం ఆక్రమించాడు గోడ కూడుచునా అది చూపిస్తాను ఖర్చులుపెట్టుకుంటానురండి అని చెప్తున్నా మళ్ళీవస్తా అని లేచి నమస్కారంచేసి వెళ్ళిపోయాడు. వాడితోపాటు వాడి సెంటువాసనా వెళ్లింది.

విశాలాక్షి లేచి నిలబడింది. శాంతంగా వున్నది, ఫార్మలిటీస్ చెల్లించింది. యోగక్షేమం అడిగింది బెల్‌నొక్కింది.

ఆడ క్లయింట్సురారా నీ కోసం వయసులో వున్నవాడే వస్తాడా కేసుమిషతో. యెంతమంది వస్తారు రోజుకి తల కదిలిస్తూ అడిగాడు శంకరం సిగరెట్ పెట్టెకోసం జేబులోకి చెయ్యిపోయింది.

విశాల విశాలంగా నవ్వింది. శ్లేషవాడినా కోపగించుకోలేదు. శాంతంగానే జవాబిచ్చింది.

మన పడగ్గదిలోకి వృద్ధనారీమణులేమీ రారా? అక్కడ రోజు కెంతమంది నా బెడ్‌మీద శయనించేవారో? యిక్కడకంత మంది వయసువాళ్ళు వస్తారు. నాకేం తప్పుగా తోచలేదు.

ఒక పద్దెనిమిదేళ్ళమ్మాయి, వాకిలితెర తొలగిస్తూవచ్చింది. పాంటూ షర్టూ వేసుకున్నది. లావుపాటి రెండుజడలూ, వాటి కలంకారంగా ప్లాస్టిక్‌బాండ్స్, చెవులకి రింగులు, పెదిమలకి రంగు, గోళ్ళకురంగు, కాటుక రేకలు, అందమైన మొహం వంటి వంపులుచూపే వయసుచెప్పే శరీరం, చేతులోని ట్రే శంకరం ముందున్న బల్లమీదుంచింది. సిగరెట్ టిన్ నొక్కితే తన్నినట్టు సిగరెట్ పైకివచ్చింది.

నమస్కారం నేడు సుదినం, 'అని చేతులు జోడించింది

శంకరం సిగరెట్‌తీసి నోటిలో వుంచుకోగానే, లైటర్‌వెలిగించి ముట్టించింది, ఆర్పేసింది. వేడికాఫీ ముందుకుజరిపి థాంక్యూ అని నవ్వి వెళ్ళిపోయింది,

ఆపిల్లవెళ్ళినవేపే చూసాడు శంకరం కాఫీఅందుకున్నాడు సిప్‌చేస్తూ వాకిలివేపే చూసాడు. కర్టెన్సు కదులుతున్నాయి

మీరేం మారలేదే? దోవతప్పి వచ్చినట్టున్నారు. ఊరక రారు మహాత్ములు, నవ్వింది.

శంకరం కాఫీ పూర్తి చేస్తూ జవాబివ్వ లేదు.

విశాలే కవ్వించింది. వెళ్ళి మంచిగావుండి పిలుచుకురా వెంట పెట్టుకురా? అని మీ అక్కలు పంపారా? రోజు కెంత మంది.వయసుగాళ్ళు వస్తూవుంటారో చెప్పలేదా? వాయిద వేసి వుంచుతారే మీ వాళ్ళు మామామ్మ పోయినప్పుడు రామప

ర్శించటానికనే మిషతోవచ్చి 'అస్తి యెవరికి వ్రాసింది మీ అమ్మమ్మా? మీఅక్కచెల్లెళ్లిద్దరికీ చెరిసగం వ్రాసిందా? మంచి మాగాని చాలాధర పలుకుతుంది. నీవంతు ఎంతవచ్చింది, మీ యిల్లూ అమ్మి రొఖం చేసుకోదలచారా వారిద్దరు వడ్డీకిస్తే అదే బొమ్ము రెట్టింపు అవుతుంది? అన్నారు మీఅప్పగారు అంతటితో వూరుకోక వోరగాచూసి మళ్లా అన్నది.

ఓర్మి వహించి వుండి చూడండి. రోజుకెంతమంది వస్తారో తెలుస్తుంది. అపుకోలేక నవ్వేసింది.

శంకరం సంబాళించుకున్నాడు.

కాఫీ చాలా రుచిగ వున్నది అన్నాడు. కోపం లేకుండా నిజంగనే ఆహ్వానించాడు.

ఇంటికివచ్చి, అక్కడ ప్రాక్టీసుచేసుకో, బిజినెస్‌కిగూడా అడ్వకేటుఉండాలి నువ్వు అఫీషల్ విషయాలు చూసుకోవచ్చు అన్నాడు. మళ్లా సిగిరెట్టు అందుకున్నాడు.

మీరు బిజినెస్ పనిమీద ఊళ్లవెంబడి తిరగచ్చు.

తిరక్క మగవాడు చెడ్డాడు అంటారు. ఉత్తినే తిరిగానా. బాగా రన్ చేసేవాళ్ళనీ కన్సల్టింగ్ చేయొద్దూ.

కన్సల్టేషన్ కోసమే తిరిగితే పొలాలూ, స్థలాలూ, తోటలూ దొడ్లూ అమ్మమని సలహా యిచ్చారా? రాబడెటు పోతున్నదో చూడక్కరలేదని సలహా యిచ్చారా? పోబడిని లక్కచేయకు భట్రాజుల్నీ, తైనాతీలనీ నెత్తికెక్కించుకోమని అడ్వయిజ్ చేశారా?

తన విషయాలూ, త వారినీ బాగానే పరిశీలించి, తెలుకు తున్నదని బాధ కలిగింది. రోషం దిగమింగినాడు.

నువ్వు వచ్చి అన్నీ చూసుకో, దిద్దుకో, అడ్డపడేదెవరూ? మానేజ్ చెయ్యి. నీ సమర్థతా చూద్దాము అన్నాడు. సిగిరెట్టు పొడి యాష్ట్రేలో దులిపాడు.

విశాల నవ్వి అన్నది, కాలానికేదో మూడిందన్న మాటే. లేకపోతే బీరువాకి తాళం చెవులు అనవసరమయాయేమో. దిద్దుకోమంటే, మీ ఫ్యూడలిజాన్ని, రాజభోగములనీ, అతిథి అభ్యాగతులను, అనవాయితీలనూ మెయింటెయిన్ చేయటానికి నా చేతి చమురు వదిలించాలని ప్లాన్‌చేస్తున్నార మీవాళ్లు. అవన్నీ బంద్ చేయిస్తే ప్రిస్టేజిపోదూ. డబ్బూ, అధికారమూ, వదులుకున్న వాళ్లున్నారా మీ దగ్గఱ? నేను బందాలు వేయించుకోను. చేయి తిప్పేసింది.

శంకరం యింకేమనేవాడో కాని నల్గురు స్త్రీలు వచ్చారు. విశాల కూచోమన్నది ఇద్దరు స్త్రీలు బెంచ్‌మీద కూచున్నారు. ఇద్దరు నిలబడే వున్నారు. శంకరానికీ, విశాలకీ వందనం చెప్పి కాసేపు ఆగి రమ్మన్నారా అమ్మా! వాకిట్లో కూచోమా? అని అడిగారు,

అక్కర్లేదు తీరిగ్గానే వున్నా చెప్పచ్చు

ఇందాకటమ్మాయి వచ్చింది, చిన్న అందమైన గాజు గ్లాసుల్తో టీ తెచ్చింది, ఆ నల్గురు స్త్రీలకి ఇచ్చింది,

శంకరంవంక చూస్తూ, అతను ఖాళీ చేసిన కప్పూసాసరు వున్నా ట్రే అందుకుని వెళ్లిపోతూ వెనక్కి చూసి మళ్ళీ నవ్వి వెళ్లిపోయింది

స్త్రీలు తమగోడు చెప్పుకున్నారు, పర్మిషన్ తెచ్చుకొని బిజినెస్ పెట్టుకున్నా, తీసేయమనీ, పీకేస్తామనీ, రోడ్డు వెడల్పు చేయాలనీ గద్దిస్తున్నారని చెప్పారు

కనుక్కుంటా అంది విశాల

వాళ్ళు టీ తాగి గ్లాసులు కడిగి బోర్లించి వెళ్లారు

సంధ్యారాగం అలుముకుంటుంది, గుమాస్తా గాబోలు ఒక నలభై యేళ్ల స్త్రీ వచ్చింది. బల్ల సర్దింది. ఫైల్స్ కాగితాలు పక్కనే ఉన్న అద్దాలబీరువాలో సర్ది తాళం వేసింది. సంతకం చేయించింది. రేపటి ప్రోగ్రాం చెప్పి వెళ్ళిపోయింది.

ఇందాకటమ్మాయి వచ్చి, లైట్ వేసి, ఫాన్ వేసింది.

'వంటయింది మేడం. గెస్ట్‌కోసం స్పెషల్ చేశాను. మళ్లా శంకరాన్ని చూసి నవ్వుతూ వెళ్ళింది.

చెయిన్‌స్మోకింగ్ చేస్తున్న శంకరం విశాలవంక చూశాడు "యెవరూ? నేనెవరినో యెట్లా తెలుసు?

సర్వెంట్ ఇంటర్ చదువుతుండగా, ఆకలికి, దారిద్ర్యా నికి, సంఘ కట్టుబాట్లకి తట్టుకోలేక, వూపిరాడక కట్టుబాటు దాటి నది. మర్యాద పోయింది. స్వంతమనుషులు కాపాడలేక తరిమే శారు. పేరుకొట్టేశారు. స్నేహితులు ముఖంచాటుచేసుచున్నారు

ఒక డాక్టరమ్మ యింటిలో సర్వెంట్‌గా కుదిరి ఆపద తీర్చుకుంది బిడ్డ దక్కలేదు, ఆ డాక్టరమ్మ నా క్లయింటు. నన్నడిగింది.

నమ్మకమైనదీ, చురుకయినదీ సర్వెంట్ కావాలా? నా దగ్గరున్నది నేనువాడ్ని కంట్రోల్ చెయిలేకపోతున్నాను. అని వివరంగా చెప్పింది.

కావాలి తీసుకురండి. నా సర్వెంటు తరుచూ మానేస్తున్నది. పనీ అందటంలేదు. మాన్పిస్తా అన్నాను,

తెచ్చి అప్పగించింది డాక్టరు. ఇంటిపనీ, వంటపనీ, బజారుపనీ చేస్తుంది. ప్రైవేటుగా పరీక్షకు అపీయర్ కామన్నా. యేదో చదువుతుంది. ట్రైన్‌కి అటెండ్ అవుతుంది. సంపాదనలోకొచ్చిందని, గౌరవంగా వున్నదనీ తెలిసి వాళ్ళవాళ్లు వచ్చి రమ్మన్నారు. రాను పొమ్మన్నది."

'నన్ను చూసినప్పుడల్లానవ్వుతుంది. నవ్వుతూఅన్నాడు పరేంగిత గ్రాహి, మీ సైకాలజీ గ్రహించేసింది' అని నవ్వింది విశాల.

ఫార్మల్‌గానయినా వుండమందిగదా అనిశంకరం వుండిపోయాడు. శాన్నాళ్లయింది భార్యేగదా. బాధలేం లేవు. రాకపోతుందా అనుకున్నాడు. డైవోర్సులేవు, కనీసం పెండింగులో నయినా లేదు

ఏడున్నరకల్లా డ్రింక్ యెదురుగా బల్లమీదుంది, మంచు ముక్కలు చిన్నవి తేలుతున్నాయి, పక్కనే కుర్చీ, దానిమీద

లుంగీ, టవల్, బనియన్, బాత్‌రూమ్‌లో షోవర్ సోపూ, అద్దం, షాంపూ, దువ్వెన, వేడి గాలినిచ్చే మిషీన్ తలార పెట్టుకునేది. తొట్టి క్లీన్‌గా వుంది

తొమ్మిదన్నరకి భోజనానికి పిలుపు వచ్చింది

వండర్‌ఫుల్ భోజనం. తాంబూలం, మంచిబెడ్, దానిమీద వాలిందే తడవుగా నిద్రవచ్చింది, చింతలన్నీ మాయమైనవి, వంటికి వేడి వచ్చింది, తేలిపోతున్నట్టుంది, తెలివి తప్పుతుంది మెత్తనివేడి, బరువూ తాకి స్వర్గంలో విహరిస్తున్నట్టుంది

పూల వాసనలకీ, మైనా అరుపులకీ, లేత సూర్యకిరణాల తాకిడికీ పొద్దున యేడింటికి మెలకువొచ్చింది, లేచి కిటికీలోంచి చూస్తూ నిలబడ్డాడు. పారిజాత పూలు రాలిపడి నేల అందంగా వుంది మైనా ఈలవేసింది, రామబాణం, గులాబీలు తల వూపుతున్నాయి, తీగ గులాభీ పూపు కిటికీకి అని లోనికి రావాలని చూస్తుంది

శంకరం కాలకృత్యాలు అయినవి, డైనింగ్ టేబుల్‌ముందున్నాడు, రాత్రి అమ్మాయే కాఫీ, ఫలహారం ముందుంచింది తీయగా నవ్వింది, పంజాబీ దుస్తులూ, మెళ్లో సన్నని గొలుసూ బుగ్గలు పొట్టలుపడ్డాయి నవ్వితే,

మేడమ్ ఆఫీసులో ఉన్నారు, వెయిట్ థర్టీ అయింది అని కిచెన్‌లో దూరింది

శంకరం ఆఫీస్‌రూమ్‌లో కొచ్చేప్పటికి యిద్దరు రైతులున్నారు, గుమాస్తా రాసుకుంటుంది

శంకరం వోర్మివెచ్చిస్తూ కూచున్నాడు, ఇంకా ఇద్దరు బిజినెస్ పీపుల్స్ వచ్చారు, మళ్ళా సోదిమొదలు, యెలాగైతే నేం, క్లయింట్లు వెళ్ళిపోయారు, కోర్టుకు వేళౌతుంది, భోజనానికి వేళ

ఆతిథ్యం బావుంది విశాలా! థాంక్స్, నా కేసు యెప్పటికి తీర్పుకివస్తుంది గెలుస్తానా? తలకదిలిస్తూ నవ్వుతూనే అడిగాడు

లొంగదీయాలనీ, అణచిపెట్టాలని ట్రైచేస్తున్నాడని విశాలకి అర్థమయింది, మొహం యెర్రబడింది, కళ్లు పెద్దవై తెల్లి పాపలమీదికి యెర్రగీత లొచ్చాయి, తీర్చైన కనుబొమ్మలను కంటి రెప్పల వెంట్రుకలు తాకినవి, పెదవులు విడిబడినవి, తెల్లని పలువరుసమధ్యగా, కటువైన మాటలుదూసుకువచ్చినవి

"సిన్సియర్‌గా అడుగుతున్నారా? రమ్మనేగా అంటున్నారు. నేను వస్తే అక్కడున్న వాళ్ళు వెళ్ళాల్సిందే. మీకది బాధ కలిగిస్తుంది. మీరు పంపేయలేరు. మనసొప్పదు. మీరు పాడైపోతూ నష్టపోతూ వుంటే చూస్తు వుండిపోవటం నావల్ల గాదు. నాకు మీ బిజినెస్ వివరాలు కావాలి. నష్ట మెందు కొస్తున్నదీ తెలుసుకోవాలి అని వున్నది. మితిమీరి ఖర్చు యెవరు చేయిస్తున్నారు? నేను లేకుండా మీరెక్కడికీ వెళ్ళరాదు. నా పర్మిషన్ లేనిదీ మిమ్మల్ని చూచేందుక్కూడా వీలులేదు."

లా పాయింట్సు విన్నాడు శంకరం, నవ్వి సిగరెట్ యాష్‌ట్రేలో దులిపాడు. ఆ వేళ్ళూ ఆ నాగరికతా చూసిండి. తల కదిలిస్తు అన్నాడు.

పెంచి పెద్దచేసిన వాళ్ళనూ, రక్త సంబంధం వున్న వాళ్ళనూ అవమానించేదా? నువ్వు చూస్తుండగా గెంటేయాలా? నాకు బాడీ గార్డెందుకూ?

యేమో, మీరే తేల్చుకోండవన్నీ.

నేను అమ్ముడుపోయిన బానిసనా? ఆఫ్రికాలో కొని తెచ్చావా నన్నూ? బాండెడ్ లేబర్నా? నా కాళ్ళకూ చేతులకూ కలిపి యినప గొలుసులు వేయాలని వున్నదా? అది ప్రేమా? భక్తినా? చాలా సంపాయిస్తున్నా వంటున్నారే, అదంతా పోయేప్పుడు కట్టుకుపోతావా?

అందుకన్నమాట, దిలాసాగా పెట్టమన్న చోటల్లా సంతకం పెట్టేవారు. వడ్డీకి అప్పు తెచ్చుకునేవారు? వెంట తీసుకుపోము అని చూచారా? పిల్లలకేమీ మిగల్చరా?

యేరీ పిల్లలూ? అంటూనే లేచాడు శంకరం. ఆనంద్ యిచ్చిన అమూల్యమైన సలహా మరిచాడు.

సరే, నే పోతున్నా, నాకవతల పనున్నది, బాగా ఆలోచించుకో, గుడ్ బై, అంటూ కదిలాడు.

మీరూ బాగా ఆలోచించుకోండి అన్నది విశాల, వాకిలి దాటుతున్న శంకరం చెవిలో ఆ మాటలు పడినై. లేచి వెళ్తూ శంకరం అన్న చిన్న వాక్యం విశాల యెదురుగా వచ్చింద, లేచి నిలబడింది.

## 6

సిరిసంపదలు వదిలి వెళ్ళిపోయినా శంకరం కుంగిపో లేదు, విశాలకోసం చూశాడు, గానీ ఆమె రాలేదు, బాంక్ దివాలాలో శాంతమ్మ తటస్థపడింది. ఇంక యెదురుచూసే అవసరం కలగలేదు.

శాంతమ్మ కొడుకు మెడిసిన్ చదివి, విదేశం వెళ్ళాడు. అక్కడో నర్స్‌ని పెళ్ళాడాడు, రాలేనని తల్లికి వ్రాశాడు, ఆమె యేడిచింది, శంకరం నవ్వి వోదార్చాడు.

నేననుకున్నది నెరవేరిందీ? యేడుపెందుకూ, నీ కొడుక్కి నిన్ను కనిబెట్టుకునుండటం నామోషీగా వుండి రాలేదు. విశాలా అంతే, నీతిలేనివాడితో జీవితం అనవసరం అనుకున్నది రాలేదు.

## 7

విశాల పెంపుడు కూతురు శ్యామా బియె ఫైనల్సుకు వచ్చింది, సర్వ్ చేస్తు అన్నది, మేడమ్! బాస్ వస్తే వంపేశా రేం? అవమానం గాదూ బాస్‌కీ?

నేనేం కారునా డ్రైవ్ చేసుకుంటూ తీసికెళ్లానికీ, నేను కావాలంటే తనే రావాలి? నీ పనేం బాగుందీ? పెళ్ళాడు, అంత భయం దేనికీ? అన్నది విశాల.

నన్నెవరు పెళ్ళాడుతారు మేడమ్, బాస్ ప్రపోజ్ చేస్తా రనుకున్నా అని పకాపక నవ్వింది.

యేదీ, మళ్ళా వస్తారేమో నీ కోసం, నే డైవోర్సు తీసు కుందామనీ, నీకు పెళ్ళి చేద్దామనీ అనుకున్నాను, విశాలా నవ్వు గలిగింది.

— o —